



"కరుణా డాళింగ్.."

సంబోధన చూడగానే కరుణ గుండెలు గుబగుబలాడేయి. అటుఇటు వెంపల పొదవున కళ్ళుపాకించి "ఎవరూ చూడలేదుకదా' అనుకుంది.

ఆమె బుగ్గలు ఎరబడ్డాయి.

సిగ్గుతోకాదు. గొంగళిపురుగులు పాకినట్టు ఫీలవడం వల్ల. 'ఎవడీ డాళింగ్ దౌర్భాగ్యుడు' నుకుని గార్డెన్స్‌లో చౌరబడి పచ్చికలో ఒంటరిగా కూర్చొని పుస్తకం మధ్య ఉత్తరం వుంచి చదువుకుంది

"కరుణా డాళింగ్" పనిలేని వాళ్ళు పదిసార్లు దిద్దినట్లు బండరాత?

ఎవరీ అగంతకుడు అనుకుంటున్నావా? ఈ పిలుపులోనే హద్దులు మీరినట్టు బాధ పడుతున్నావా? నేను మాత్రం-హక్కుగా భావిస్తున్నాను.

'ఇంతకీనేను 'చిట్టిబాబుని'గుర్తొచ్చానా? వారం రోజుల క్రితం అమ్మాయిగార్ని పెళ్ళిచూపుల్లో వరించి నా వరం చేసుకోవాలని నిర్ణయించుకున్న అదృష్టశాలిని. "నువ్వు నచ్చావు' అని ఆ క్షణంలోనే ఎలుగెత్తి చాటాలనుకున్నా. సంతోషం పట్టలేక పోయా. కాని ఎక్కడా దొరక్కుండా తర్వాత నా నిర్ణయం ఉత్తరం ద్వారా తెలియచేస్తానని బింకంగా పెళ్ళికొడుకు హోదాలో చెప్పడానికి ఎంత నిగ్రహించుకోవలసి వచ్చిందో నీకేం తెలుసు?

నా నిర్ణయానికి నువ్వు గర్వపడాలి. పద్దెనిమిది మందిని కాదని కాలదన్ని యివాళ నిన్ను ఇష్టపడ్డానంటే నీకు గర్వకారణం కాదూ?

నాలుగేళ్ళుగా నేను జరుపుతున్న ఆడపిల్లలవేటలో ని నంబర్ 'నైన్‌టీన్.' పెళ్ళిచూపుల్లో ఈ విషయం మీకు తెలుసు. పద్దెనిమిది మంది నా'ఓ.కే.'కోసం తహతహలాడారు. ఏం ప్రయోజనం. ఒక్కళ్ళూ నా రిక్వైర్‌మెంట్స్‌కి సరితూగలేదు.

అంతా మోద్దురాచిప్పల్లా తలొంచుకుని నేలకు తాపడం అయిపోయిన వాళ్ళే. తలలు వంచుకున్నా!. నచ్చుతానోలేదోనన్న తాపత్రయం కొండ చిలువను పుల్లతో పొడిచి ఆడించే పాముల వాడిలా బలవంతంగా ఇంటర్వ్యూ చేయవలసి వచ్చింది. పేరడిగితే సిగ్గు చదువడిగితే సిగ్గు, భయం. గుడ్డి మూగ చెవిటి లక్షణాలు కనిపెట్టాలన్నా ఆపగింజంత అవకాశం ఇవ్వకుండా పకడ్బందీ ప్రవర్తన.

అతిమర్యాద. బానిస స్వభావం. తలోంకం

నటన అసహజత్వం— నాన్సెన్స్-ఒక్కరూ నచ్చలేదు అందముంటే చదువుండక చదువుంటే అందముండక, రెండూ వుంటే నాజూకు తెలియక చిరాకు పుట్టించి చేసారు.

అప్టరాల్ - పెళ్ళిచూపులకని టాక్సీలకనీ మూడు వేలు ఖర్చు పెట్టిన అమ్మనాన్న నాకు నచ్చిన ఆడది దొరకదని బెంగ పెట్టుకున్నారు. స్నేహితులు 'ఎక్కడో బోల్తా పడ్తావురో!'' అంటూ ఎగతాళిచేశారు. అందర్నీ తోసి ప్రచ్చాను అలాంటి అమ్మాయి దొరికేవరకూ ందరె, నా ఒ ఓటర్యా రెపా సాధిసా ను అప్పుడే నా పెళ్ళి' అని సవాలు చేసాను.

వాటన్నిటికీ రిప్లై—నువ్వు!

నువ్వు అందరిలా తలదించుకోక ఎదిరించి చూసావు. చలాకీగా తిరిగావు. ఏపని చేసినా అందంగా కనిపించావు. అందుకే అంతగా నచ్చావు.

ముందేచెప్పాను. ఇదినాకు గర్వకారణం. నాలాంటి వాడు లభించడం నీ అదృష్టం.

ముగించేముందు 'చిన్నముద్దు' ఈ కవర్లో ఎంకోజ్ చేసున్నా, అంటే ఏవిటోకాదు— ఉత్తరం ముద్దు పెట్టుకొని పోస్టు చేసున్నా.

# ఒకానొక పెళ్ళికొడుకు

## సత్తులభాస్కరరావు




తిరిగి నువ్వు ముద్దు పెట్టుకుంటే నాముద్దు నీకు చేరినట్టే

వి

చిట్టిబాబు

కరుణ ఉత్తరం ముద్దు పెట్టుకోకుండా చేతులమీద బల్లిపడ్డట్టు...కాగితంవదిలేసింది ముద్దు అందుకోడానికి సిగ్గు వేసికాదు చివర్న అది ఎంగిలి కాగితమని తెలిసినందుకు!

* * *

సాయంత్రం.

ఇంట్లో అందరూ షాపింగ్‌కువెళ్ళారు.

'డబడబ' తలుపు బాదిన శబ్దం.

'వస్తున్నా' అని కేకపెట్టి ఒక్క అంగలో వెళ్ళి తలుపు తీసింది కరుణ. ఎదురుగా—

చిట్టిబాబు.

అదిరి పడింది కరుణ.

సింహం జూలు తలకట్టుతో— అట్టపెనమంత అద్దాలతో—రైలు ప్రయాణం తాలూకా బొగ్గుపొడిఫినిషింగ్‌తో ఎదురుగా పద్దెనిమిది సంబంధాల ముద్దుల పెళ్ళికొడుకు.

ప్రయాణ బడలిక, నీరసంతో కొంత వాడిపోయి వున్నాడు.

''కరుణా మీ ఫాదర్ వున్నారా?''

''అమ్మానాన్నా యిప్పుడే బజారుకు వెళ్ళారు కూర్చోండి''

''వెల్...ఇంటో ఎవరూ లేరన్నమాట'' అంటూ హాల్లో కూర్చున్నాడు చిట్టిబాబు

''అరగంటలో వచ్చేస్తారు. వెయిట్ చెయ్యండి'' అంటూ లోపలికి వెళ్ళబోయింది.

''కరుణా నీతోనే మాట్లాడాలి''అన్నాడు.

''నాతోనా ?'' అంటు కరుణ ఆగి ఎదురుగా సోఫాలో కూర్చొని 'చెప్పండి' అన్నట్టు చూసింది.

''నా లెటర్ అందింది కదూ''

''అందింది.''

''దాంతోపాటు మరో ఉత్తరం మీ నాన్నగారికి పంపాను. నువ్వు నచ్చావంటూ రెండు రోజుల తర్వాత మీ నాన్న దగ్గర నుండి జవాబు వచ్చింది నీకు మేనరికం ఉందనీ... ఈ పెళ్ళిచూపుల వేడికి వాళ్ళు దిగివచ్చి నీ కోసం పట్టుబడుతున్నారని ... తప్పలేదని జరిగిన అసౌకర్యానికి క్షమించమని'' వ్రాశారు.

నాకు వళ్ళు మండిపోయింది. ముందే మేనరికం వున్నవాళ్ళు పెళ్ళి చూపులెందుకు ఏర్పాటు చెయ్యాలి? మమ్మల్ని ఫూల్స్ చేయడానికా ? ఇదేనా పెద్దమనిషి తరహా ?

ఆయనతో ముఖాముఖి తేల్చుకోవాలని వచ్చాను. పద్నెనిమిది మందిని కాదని నిన్ను అంగీకరించి నట్లు తెలుసుగా'' అని ఆ మాటలకు ఆయాసపడి మొహం జేబురుమాలుతో తుడుచుకున్నాడు.

వింది కరుణ.

విని ప్రశ్నించింది. "చిట్టిబాబుగారూ నేను మీకు ఎందుకంతగా నచ్చాను ?''

కోపంలోవున్న చిట్టిబాబు ఆ మాటకు చప్పగా చల్లారిపోయాడు. అతని మొహం క్రమంగా ప్రసన్న మయింది కళ్లద్దాలు ఒకసారి తీసి తుడుచుకుని, మొహంపై చిరునవ్వు పులుముకుంటూ.

"కరుణా !'' అన్నాడు. అతని గొంతు వికారంగా వణికింది "ఐలెక్యూ వెరీమచ్'' ఆనందపారవశ్యంగా అన్నాడు.

"మీ ఆరాధనకు గర్వపడుతున్నా చిట్టిబాబూ-కాని ఎందుకు నచ్చానో చెప్పారు కాదు.''

అతను గొంతు సవరించుకున్నాడు.

"ఇంతవరకూ చూసిన వాళ్లంతా తలొంచుకుని కట్టురాళ్లలా పడివున్న వాళ్లే. కన్నెత్తి చూసిన వాళ్ళు తక్కువ. నాకోసం వాళ్ళు పడ్డ ఆరాటం, కంగారు, బెరుకు — నాకు అసహ్యం పుట్టించాయి. జాలి కూడా కలిగింది. నీలోవున్న చురుకు చలాకీతనం వాళ్ళలో లేదు''

"చురుకేనా? చురుగ్గా వున్నందుకేనా నచ్చాను ?''

"ఒక్క చురుకేనా? చిలిపితనం—అందానికి అందం - చదువుకు చదువు- సంస్కారం — సరసహృదయం — అన్నీ నీలో కనిపించాయి అందుకే నచ్చావు.''

"పద్నెనిమిది మందిలో ఏ ఒక్కర్లోనూ ఈ లక్షణాలు కనిపించలేదంటే నేను ఒప్పు కోను. వాళ్లలా తలొంచుకోబట్టే విపులంగా చూసే అవకాశం మీకు కలగలేదు. ఒక్కరూ నచ్చే అదృష్టం వాళ్లకి కలగలేదు.''

"తలొంచుకుంటేనే ? శక్తివంచన లేకుండా అందర్నీ నిశితంగా పరిశీలించాను. అంతే ఓడిపోయారు. ఒక్కర్లోనూ ఒరిజి నాలిటీ లేదు ''

"ఒరిజినాలిటీ ఎలా వుంటుంది చిట్టి బాబూ — తమ ఇష్టా ఇష్టాలతో ప్రమేయం లేకుండా మీ నిర్ణయం మీద ఆధారపడి ఎదురు తెన్నులు చూసేవాళ్ళకు ఒరిజినాలిటీ ఎలా

## ఒకానొక పెళ్ళికొడుకు

వుంటుంది? మీరు తలపంకిస్తే చాలు... పెళ్ళికి సిద్దపడ్డవాళ్ళు–వాళ్లపరిస్థితులకు బానిసలు కానీ మీకే బానిసల్లా అవుపించారు''

"కరుణా - మనవిషయంపదల సంభాషణ అడ్డుదారులు పట్టిస్తున్నావ్''

"ఇది అనవసర ప్రసంగంకాదు. మనకు కావలసిన అంశం''

"ఎన్నికఅనేది నాకుసంబంధించినవిషయం వీళ్ళందర్నీ డిస్పాయింట్ చేశానని నువ్వెందుకు అనుకుంటున్నావ్? నచ్చని స్త్రీని చేసుకొని జీవితాంతం బాధపడ్డంకంటె విరివిగా ఎందర్నైనా చూసుకొని ఎన్నుకునే అవకాశం మగవాడికివున్న వ్యవస్థలో కొందర్ని నిరాశ పరచడం తప్పదు. నా అన్వేషణలో నువ్వు

## యోగులు

ఈ యోగులంతా వింత బైరాగులు
వారు ఆలపించేవన్నీ జీవనరాగాలు
అయినా అవి వింటేచాలు అంతా
విరాగులు
ఈ యోగులంతా పరమ 'ర్యాగ్'లు
వారు ధరించేవన్నీ దుర్గంధపు 'ర్యాగ్'లు
అయినా అవి బ్రహ్మానందపు విందుకర్హ
మైన 'రిగ్'లు.
ఈ యోగులంతా రాదారి 'క్రుక్'లు
వారు దొడిక్కేవాడు తాళపత్రపు
బుక్కులు
అయినా అవి ఛేదించు అజ్ఞానపు
'క్రూకాలు'
ఈ యోగులంతా గొప్ప 'రుక్'లు
వారికి జీవిత చదరంగంలో లేవు
'రూక్'లు
అయినా గెలిపించువారిని సత్యపు
బుక్కులు.
ఈ యోగులంతా అంటు రోగులు
వారి కాయాలన్నీ నియమాల గాయాల
చిరుగులు
అయినా అవి తొరగు ధర్మామృతపు
మురుగులు.
ఈ యోగులంతా మహా భోగులు
వారికి ఇలలోలేవు బహు భోగభాగ్యాలు
అయినా వారు అలౌకికానందానుభవ
భాగ్యులు.

— తాళ్లూరి లాబన్ బాబు

తగిలావు. నచ్చావు.''

"చిట్టిబాబూ. మీరు ఎందరో చూసుకొని ఏరుకునే ప్రొవిజన్ మన సాంఘ వ్యవస్థలో వుండగా నన్నేపట్టుకొని ఎందుకు వేలాడు తున్నారు. మరో స్త్రీకోసం ప్రయత్నించ కూడదూ?'' చిట్టిబాబు చిత్తరువైపోయాడు. అతని కంఠం గాద్గదమయింది. "నువ్వులేక పోతే నాకు జీవితంలేదు కరుణా వెతకబోయిన తీగదొరికిందని సంబరపడ్డా- చివరకు సాధించానని పొంగిపోయా.., కరుణా నిన్నునేను ప్రేమిస్తున్నా నేను నిన్ను చూడకముందు నుంచీ ఆరాధిస్తున్నా...నీవు నాకలల పంటవి. ఊహలసుందరివి.. మనల్ని విడదియ్యాలని ఎవరో ప్రయత్నం చేస్తున్నారు. నువ్వు నాతో వచ్చెయ్. మేనరికం కాదని వలచి వరించి అపురూపంగా అభిమానించే నాతో రాలేనా? వ్యక్తినిగౌరవించుకునేవ్యక్తిత్వం నీకులేదా ?''

"స్టుపిడ్! మిస్టర్ చిట్టిబాబు! వ్యక్తిత్వం గల ఆడదాన్ని మీరు సహించలేరు భరించలేరు. నేను మీకునచ్చాను నాకుమీరు నచ్చారని ఎలా చెప్తున్నారు? నచ్చిన ఆడదాన్ని లేవదీసుకొని పోగల చేవున్న మీరు మార్కెట్‌లో ఎందుకు ప్రవేశించారు ?

నిత్యజీవితంలో ఎందరో సౌందర్యవతులు కనిపిస్తారు. ఎవరో ఒకర్ని ప్రేమించి పెళ్లి చేసుకుంటే బావుండేది. హద్దుమీరి అవతలి వాళ్ల మనసు తెలుసుకోకుండా 'డార్లింగ్ అని వ్రాయడం- నువ్వు అని పిలవడం ముద్దులు పోస్టు చేయడం మీ వెకిలితనానికి, సంస్కార హీనతకు చిహ్నాలు.'

చిట్టిబాబు విస్తుపోయాడు.

"నీ ధోరణి అర్థంకావటంలేదు కరుణా''

"ఇంకా అర్థం కాలేదా? మీకర్థమయ్యేలా ఎలా చెప్పాలో నాకు అర్థం కావటం లేదు. అంతకంటే ముఖ్యం... మేనరికం అని నాన్న గారు అబద్దం ఆడవలసిన అగత్యం ఏవిటో బోధపడటం లేదు.''

"అంటే''

"చూశారా? మీరు పద్నెనిమిది మంది ఆడపిల్లల్ని నిర్దాక్షిణ్యంగా మొహాన కొట్టి నట్లు నచ్చలేదని నిరాశపరిచారు. ఒక్క మగ వాణ్ణి రిజెక్ట్ చేయడానికి ఆడపిల్లల తండ్రి ఎంత అవస్థ పడుతున్నాడో''

"... ... ... ... ...''

"మీరు నాకు నచ్చలేదు. అదీ అసలు విషయం.''